శనివారం
28-09-2024
# ముందడుగు
దినపత్రిక
సంపుటి: 1, సంచిక: 469 పేజీలు: 4 | ₹6
EPAPER.MUNDADUGU.COM
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..
Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com


మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు
మిగతా 2లో


పండుగల కోసం 6,000 ప్రత్యేక రైళ్లు
మిగతా 3లో


రాష్ట్రంలో సీబీఐకి అనుమతి లేదు
మిగతా 3లో


ఇండియాలో 6 కొత్త డిజిటల్ స్కామ్స్
మిగతా 5లో

## గతంలో చెప్పిన మాటలన్నీ
# గాలి మాటలే
### కేవలం మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారు
### ఎయిర్ క్వాలిటీ కమిషన్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



**ముందడుగు ఢిల్లీ:**

ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని అరికట్టడంలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ విఫలం కావడంపై సుప్రీం కోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. గాలి నాణ్యత పర్యవేక్షణ, వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను కాల్చడం విషయంలో.. ఎటువంటి కమిటీలు ఏర్పాటు చేయలేదని, గతంలో కమిషన్ చెప్పినవన్నీ గాల్లో మాటలుగా కనిపిస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణకు మరింత మిగతా 2లో



## భారత్‌లో పర్యటించనున్న
# మాల్దీవుల అధ్యక్షుడు

- అక్టోబర్ రెండో వారంలో అధికారిక పర్యటన
- ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

**ముందడుగు జాతీయం:**

భారత్, మాల్దీవుల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ రెండో వారంలో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఇరు దేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల తర్వాత.. ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇతర దేశాధినేతలతో పాటుగా ముయిజ్జు హాజరయ్యారు. అక్టోబర్ 79 తేదీల్లో ఆయన భారత పర్యటనకు మిగతా 2లో




## ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఉచితంగా
## పర్యాటక ప్రాంతాల సందర్శన
### ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలిస్తాం
### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
02

## సుప్రీంకోర్టులో ప్రదర్శించిన
# 12th ఫెయిల్ చిత్రం
### చిత్రబృందాన్ని మెచ్చుకున్న సీజేఐ చంద్రచూడ్

**ముందడుగు ఢిల్లీ:**

ఇటీవల ఐపీఎస్ మనోజ్ కుమార్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కించిన చిత్రం '12th ఫెయిల్. ఈ చిత్రంలో విక్రాంత్ మస్సే, మేధా శంకర్ ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా ఈ చిత్రం అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కోసం సుప్రీంకోర్టులో దీనిని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మిగతా 2లో



ముందడుగు
శనివారం, 28-09-2024, హైదరాబాద్

# గతంలో చెప్పిన మాటలన్నీ గాలి మాటలే

(మొదటిపేజీ తరువాయి)

చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం కమిషన్‌కు ఉందని సూచించింది.

"పంట వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కనీసం ఒక్క కమిటీ కూడా వేయలేదు. ప్రతి ఏటా ఈ సమస్యను చూస్తుంటే సీఏక్యూఎం చట్టం అమలు కావడం లేదని తెలుస్తోంది. కమిటీలు ఏర్పాటు చేశారా? చట్ట ప్రకారం ఏం చర్యలు తీసుకున్నారో కనీసం ఒక్కటైనా చూపించండి. ఢిల్లీ ఎన్‌సీఆర్ రాష్ట్రాలకు గతంలో చెప్పినవన్నీ గాల్లో మాటలుగానే మిగిలినట్లు కనిపిస్తోంది" అని సీఏక్యూఎంను సుప్రీం ధర్మాసనం నిలదీసింది. కేవలం మీరు మౌన ప్రేక్షకులుగానే మిగిలిపోయారని మందలించింది. సీఏక్యూఎం ఛైర్‌సర్సన్ బదులిస్తూ.. గాలి కాలుష్య కట్టడికి మూడు సబ్ కమిటీలు ఏర్పాటు చేశామని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాయని సుప్రీం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. అరుదుగా జరిగే అలాంటి సమావేశాలతో ఎంత సమర్థంగా పనిచేయగలుగుతున్నారో అర్థమవుతుందోని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలకు సంబంధించి ప్రత్యామ్నాయాలను అమలు చేసేందుకు కృషి చేయాలని, ఆ చర్యలకు సంబంధించి సమగ్ర నివేదికను తమకు అందజేయాలని సీఏక్యూఎంను సుప్రీం కోర్టు ఆదేశించింది.

# ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఉచితంగా పర్యాటక ప్రాంతాల సందర్శన

ముందడుగు తెలంగాణ:

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన తెలంగాణ దర్శిని కార్యక్రమానికి సంబంధించి జీవోను జారీ చేసినట్టు సీఎం తెలిపారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని సీఎం కోరారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్తామన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, మూసీ పరివాహకంలోని చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నట్టు సీఎం తెలిపారు.

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శాసనమండలి కొనసాగుతున్న జూబ్లీహాల్‌ను పరిరక్షించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన జూబ్లీహాల్‌ను దత్తత తీసుకొని పరిరక్షించాలని సీఐఐకి ముఖ్యమంత్రి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించి ప్రస్తుత భవనాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం, సిటీ కాలేజ్ భవనం, పురానా పూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# భారత్‌లో పర్యటించనున్న మాల్దీవుల అధ్యక్షుడు

(మొదటిపేజీ తరువాయి)

రానున్నారని, 8వ తేదీన ప్రధాని మోదీ, ఇతర అధికారులతో చర్చలు జరపనున్నారని సమాచారం. ఇరుదేశాల సత్సంబంధాల బలోపేతంతో పాటు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ఇతర విషయాల గురించి ప్రధాని మోదీతో చర్చించనున్నారని సంబంధింత వర్గాలు పేర్కొన్నాయి.

చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు.. అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తన మొదటి పర్యటన తుర్కియే, చైనాలో చేపట్టారు. భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో మోడీ కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో పర్యటించిన సమయంలో.. కొందరు మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మాల్దీవుల ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులపై వేటు వేసింది.

# హైడ్రా కమిషనర్ విచారణకు రావాలి

## తెలంగాణ హైకోర్టు ఆదేశం




ముందడుగు హైదరాబాద్:

హైదరాబాద్ అమీన్‌పూర్ చెరువుకు సంబంధించిన కేసు విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ సోమవారం విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ఇటీవల ఓ భవనాన్ని హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పినా పట్టించుకోకుండా కూల్చేశారని బాధితుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ వివరణ ఇవ్వాలని సూచించిన హైకోర్టు.. నేరుగా లేదా ఆన్‌లైన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు

## ఇల్లు, ఫామ్‌హౌజ్ ఐదు ప్రాంతాల్లో తనిఖీలు



ముందడుగు హైదరాబాద్:

ఈడీ అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి. లగ్జరీ వాచ్‌ల కుంభకోణం నేపథ్యంలో అధికారులు ఈ సోదాలు చేపట్టారు. ఆయన ఇల్లు, ఫామ్‌హౌజ్ తదితర ఐదు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన కుమారుడు హర్ష రెడ్డికి కస్టమ్స్ అధికారులు నోటీసులు ఇచ్చారు. సింగపూర్ నుంచి చెన్నై పోర్టుకు ఖరీదైన వాచ్‌లు వచ్చినట్లు గుర్తించారు. అలోకం నవీన్ కుమార్ మధ్యవర్తిగా ఫహెర్దీన్ ముబీన్ నుంచి వాచ్‌లను హర్ష కొనుగోలు చేసినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. విచారణలో అలోకం నవీన్ రూ.100 కోట్ల విలువైన వస్తువులు స్మగ్లింగ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై మనీలాండరింగ్ సహా మరో కేసు నమోదు చేసిన ఈడీ విచారణ చేపట్టింది.

ముందడుగు
శనివారం,
28-09-2024,
హైదరాబాద్

# పండుగల కోసం 6,000 ప్రత్యేక రైళ్లు

## 108 రైళ్లకు అదనపు జనరల్ కోచ్‌లు

### కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



ముందడుగు జాతీయం:

దేశంలో దసరా, దీపావళి పండుగల కోసం పట్టణాలలో ఉన్నవారంతా తమ స్వంత గ్రామాలకు వెళతారు. తమ సొంతూర్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో కలిసి వేడుకలు చేసుకునేందుకు, ఎక్కువ శాతం ప్రజలు ప్రయాణం చేస్తారు. పండుగల కోసం ఇంటికి వెళ్తున్న ప్రయాణికులకు భారతీయ రైల్వే శుభవార్త చెప్పింది. పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో.. దుర్గాపూజ, దీపావళి, ఛత్ పండుగల కోసం ప్రయాణికులు తమ సొంత గ్రామాలకు వెళ్తారు. ఈ క్రమంలో.. భారతీయ రైల్వే దాదాపు 6,000 ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. అంతేకాకుండా.. 108 రైళ్లకు అదనపు జనరల్ కోచ్‌లు జత చేశారు. పండుగల సమయంలో కనిపించే అదనపు రద్దీని తగ్గించడానికి 12,500 కోచ్‌లను మంజూరు చేసినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# స్కూల్ సమస్యల్లో ఉందని విద్యార్థి నరబలి

## ప్రైవేట్ స్కూల్ యజమానితో టీచర్లు అరెస్ట్

### ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లాలో జరిగిన దారుణం

ముందడుగు ఉత్తరప్రదేశ్:

ప్రైవేట్ పాఠశాల లాభాల బాటలో పయనిస్తూ, విజయం సిద్ధించేందుకు స్కూల్ యజమాన్యం ఓ బాలుడిని నరబలి ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో ఈ దారుణం జరిగింది. రస్‌గవాన్‌లోని డీఎస్ పబ్లిక్ స్కూల్ ఆర్థిక సమస్యల్లో ఉంది. దీంతో నరబలి ఇస్తే ఈ సమస్య తొలగడంతో పాటు స్కూల్‌కు విజయం లభిస్తుందని డైరెక్టర్ తండ్రి నమ్మాడు. సెప్టెంబర్ 22న హాస్టల్‌లో ఉండే రెండో తరగతి చదువుతున్న 11 ఏళ్ల కృతార్థ్ నిద్రిస్తుండగా స్కూల్ వెనుక ఉన్న బావి వద్దకు తీసుకెళ్లి నర బలి ఇచ్చేందుకు స్కూల్ ఓనర్, డైరెక్టర్, టీచర్లు ప్రయత్నించారు. హాస్టల్ నుంచి బయటకు తీసుకెళ్తుండగా నిద్ర నుంచి లేచిన ఆ బాలుడు భయంతో ఏడ్వడంతో అతడి గొంతు నొక్కి చంపారు. ఆ తర్వాత విద్యార్థి తండ్రికి స్కూల్ సిబ్బంది ఫోన్ చేశారు. అతడి కుమారుడు అనారోగ్యానికి గురయ్యాడని చెప్పారు. మరోవైపు





బాలుడి తండ్రి ఆ స్కూల్‌కు చేరుకోగా అతడి కుమారుడ్ని స్కూల్ డైరెక్టర్ కారులో హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో బాలుడి తండ్రి, మరి కొందరు కలిసి ఆ కారును అనుసరించి దానిని ఆపేందుకు ప్రయత్నించారు. చివరకు సదాబాద్ వద్ద ఆ కారును అడ్డుకున్నారు. కారులో బాలుడి మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్కూల్ వెనుక ఉన్న బావి వద్ద నర బలికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించినట్లు పోలీసులు తెలిపారు. సెప్టెంబరు 6న కూడా 9 ఏళ్ల విద్యార్థిని బలి ఇచ్చేందుకు ప్రయత్నించి విఫలమైనట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్ యజమాని జశోధన్ సింగ్, అతడి కుమారుడు, స్కూల్ డైరెక్టర్ దినేష్ బాఘేల్, ముగ్గురు ఉపాధ్యాయులతో సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భార్య బికినీ వేసుకుని తిరిగేందుకు ఐలాండ్ కొన్న భర్త


## రూ. 418 కోట్లు ఖర్చు పెట్టిన దుబాయి వ్యాపారవేత్త

ముందడుగు జాతీయం:

దుబాయ్‌కి చెందిన ఓ వ్యాపారవేత్త ఐదు కోట్ల డాలర్లు అంటే దాదాపు రూ. 418 కోట్లకు ఓ ప్రైవేట్ ఐలాండ్‌ను కొనుగోలు చేశాడు. దీనికి కారణం మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది. తన భార్య బికినీలో బీచ్‌లో ఎలాంటి భయం లేకుండా తిరిగేందుకు ఈ వ్యాపారవేత్త ఈ దీవిని కొనుగోలు చేశాడు. 26 ఏళ్ల సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సౌదీ అల్ నదక్ స్వయంగా ఈ వార్తని, దానికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. తాను బికినీ ధరించాలని అనుకున్నానని, అందుకే తన బిలియనీర్ భర్త ఓ ప్రైవేట్ ఐలాండ్ కొన్నాడని చెప్పింది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ ద్వీపం ఏ దేశంలో ఉందో చెప్పలేదు.

బ్రిటన్‌కు చెందిన సౌదీ, దుబాయ్ వ్యాపారవేత్త జమాల్ అల్ నదక్‌ను వివాహం చేసుకున్నారు. వీరిద్దరూ దుబాయ్‌లో చదువుతున్నప్పుడు కలుసుకున్నారు. వివాహం జరిగి మూడేళ్లు దాటింది. సౌదీ ఒక ఇన్‌ఫ్లుయెన్సర్‌గా ప్రసిద్ధి చెందింది. సోషల్ మీడియాలో తన వ్యక్తిగత జీవితం గురించి తరచుగా పంచుకుంటుంది. ప్రైవేట్ ఐలాండ్‌కి సంబంధించిన వీడియో వారంలోపే 2.4 మిలియన్లకు పైగా వీక్షణలను పొందింది. 'గోప్యతా కారణాల వల్ల మేము ఖచ్చితమైన స్థానాన్ని పంచుకోవడం లేదు. కానీ ఇది ఆసియాలో ఉంది. దీని ధర $50 మిలియన్లు' అని సౌదీ తెలిపింది. సౌదీ విలాసవంతమైన జీవనశైలి కారణంగా సోషల్ మీడియాలో విమర్శలు ఎదుర్కొంటోంది. అతను ధనవంతుడైతే సొంత ఫ్లైట్ ఎందుకు లేదు అని కామెంట్ చేస్తున్నారు. మరి కొందరు అసలు ఇలాంటి భర్త దొరికితే బాగుండు అని కామెంట్స్ చేస్తున్నారు.





ముందడుగు
శనివారం, 28-09-2024, హైదరాబాద్

## సెలబ్రిటీ దాండియా నైట్స్
# 8వ సీజన్ ఆవిష్కరణ
### ఉత్సాహంగా 11 రోజుల నవరాత్రి మహోత్సవం



**ముందడుగు హైదరాబాద్:**

దసరా నవరాత్రి ఉత్సవ వేడుకలను "సెలబ్రిటీ దాండియా నైట్స్" 8వ సీజన్ ప్రకటించింది. (అక్టోబర్ 2 అక్టోబరు 12) 11రోజుల దసరా ఉత్సవ వేడుకలలో డీజే సంగీతం, రంగురంగుల దాండియా నృత్యాలు, పెదవి విరిచే ఆహారం, ప్రముఖుల సందర్శనలు మరియు మరిన్నింటిని కలిగి ఉన్న అద్భుతమైన నవరాత్రి అనుభవాన్ని అందించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన ఫ్లిప్ సైడ్ అడ్వెంచర్ పార్క్‌లో జరిగిన పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో కీర్తి భట్ (నటి), వంశీ పల్లె (హైదరాబాద్ మోడల్స్ వ్యవస్థాపకుడు), మధు (రాఘవి మీడియా ఎండి), సుజనా జొన్నల (నటి), అశ్విని (నటి మరియు బిగ్ బాస్ ఫేమ్). డిజే ఫ్లోజా చౌదరి మరియు రాజేష్ (డ్యాన్స్ మాస్టర్) పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం గురించి వంశీ పల్లె మాట్లాడుతూ "సెలబ్రిటీ దాండియా నైట్స్ 8వ సీజన్‌ను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది. పూర్తి ప్యాక్డ్ ఎంటర్టైన్మెంట్‌తో ప్రేక్షకులు మరిచిపోలేని నవరాత్రి అనుభూతిని అందించడానికి మా బృందం సన్నద్ధమవుతోంది. మరింత సమాచారం మరియు రిజిస్ట్రేషన్ల కోసం, దయచేసి 929155197 లేదా 7780297785ను సంప్రదించండి. హైదరాబాద్‌లోని "సెలబ్రిటీ దాండియా నైట్స్" 8వ సీజన్‌లో 11 రోజుల నాన్‌స్టాప్ వినోదాన్ని మిస్ చేయకండి.




# ఛాయ్ వాళ్లకు ఉన్న గుర్తింపు మాకు లేదు..
### 150కి పైగా గోల్స్ చేసిన హర్మన్ ప్రీత్‌ను గుర్తుపట్టలే
### భారత్ హాకీ క్రీడాకారుడు హార్ధిక్ ఆవేదన

**ముందడుగు జాతీయం:**

దేశంలో అన్ని క్రీడలకు, అన్ని క్రీడల క్రీడాకారులకు సమాన గుర్తింపు ఉండాలి. కాని మన దేశంలో క్రికెట్ అభిమానులే ఎక్కువగా ఉంటారు. వారికి గుర్తింపు ప్రత్యేకంగా ఉంటుంది. ఇతర క్రీడల ఆటగాళ్లకు గుర్తింపు తక్కువే. ఈ నేపథ్యంలో హాకీ ఆటగాళ్లకు ఎదురైన ఓ నిరాశాజనకమైన సంఘటనను భారత హాకీ మిడ్ ఫీల్డర్ హార్దిక్ సింగ్ పంచుకున్నాడు. ఎయిర్‌పోర్టులో హాకీ ఆటగాళ్లను పట్టించుకోకుండా సోషల్ మీడియా స్టార్ డాలీ చాయ్‌వాలాతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఆసక్తి చూపినట్లు తెలిపాడు.

'నేను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో నా కళ్లతో చూశాను. అక్కడ నాతో పాటు హర్మన్ ప్రీత్ సింగ్, మన్‌దీప్ సింగ్ ఉన్నారు. మరోవైపు సోషల్ మీడియా స్టార్ డాలీ చాయ్‌వాలా అక్కడికి చేరుకున్నాడు. దీంతో అభిమానులంతా అతడితో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. మమ్మల్ని అస్సలు పట్టించుకోలేదు. మేము ఒకరిని ఒకరం చూసుకున్నాం. అది మాకు చాలా ఇబ్బందిగా అనిపించింది. హర్మన్ ప్రీత్ 150కి పైగా గోల్స్ చేశాడు. మన్‌దీప్‌కి 100కి పైగా ఫీల్డ్ గోల్స్ ఉన్నాయి. డాలీ చాయ్‌వాలా ప్రత్యేకమైన టీని తయారు చేసినందుకు సోషల్ మీడియాలో సంచలనంగా మారాడు. బిల్‌గేట్స్‌కి టీ అందించాడు. అది గొప్ప విషయమే, కానీ ఒలింపిక్స్‌లో రెండు సార్లు పతకాలు గెలుచుకున్నప్పటికీ భారత హాకీ స్టార్లు తగిన గుర్తింపునకు కూడా నోచుకోవడం లేదు. ఒక అథ్లెట్‌కు కీర్తి, డబ్బు ముఖ్యమే. కానీ అభిమానులు మమ్మల్ని చూస్తున్నప్పుడు, అభినందిస్తున్నప్పుడూ అంతకంటే ఆనందం మరొకటి ఉండదు' అని హార్దిక్ చెప్పాడు.

# నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి : వైఎస్ జగన్

**ముందడుగు అమరావతి :**

తిరుమల పర్యటనను మతం పేరుతో అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. తన తండ్రి వైఎస్సార్ అనేక సార్లు తిరుమలను దర్శించుకున్నారు. నేను సీఎంగా 5సార్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించా. నా మతమేందో ప్రజలందరికీ తెలుసని అన్నారు. తిరుమల పర్యటన సందర్భంగా నెలకొన్న పరిస్థితులపై తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతా తప్పేముంది. బయటకు పోతే హిందూత్వాన్ని, ముస్లిం, సిక్కు మతాలను గౌరవిస్తా.. అనుసరిస్తానని వెల్లడించారు. తిరుమలకు వస్తానంటే డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం శోచనీయమని ఆరోపించారు. 'నా మతం మానవత్వం. డిక్లరేషన్‌లో రాసుకుంటే రాసుకోండని' వెల్లడించారు. . దేవుడిని దర్శించుకోవడానికి ఐదేళ్లపాటు సీఎంగా పనిచేసినా వ్యక్తి పరిస్థితి ఇలా ఉంటే దళితుల పరిస్థితి ఏమిటని, వారిని రాబోయే రోజుల్లో గుడిలోకి రానిస్తారా. అంటూ అనుమానం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి రాకముందు చంద్రబాబు హయాంలోనే చేపట్టిన పాదయాత్ర తిరుమల నుంచే మొదలు పెట్టి, తిరుమలలోనే కాలినడకన స్వామివారిని దర్శించుకున్నానని వెల్లడించారు. అప్పుడు లేని మతం డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం హిందూ ధర్మాన్ని వాడుకోవడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబుకు సబబేనా అంటూ నిలదీశారు. మతాలను రాజకీయం కోసం వాడుకోవడం దౌర్భాగ్యమని అన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసిన చంద్రబాబును ఎందుకు మందలించడం లేదని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన పాపాన్ని రాష్ట్ర ప్రజల మీద పడకుండా ఉండేందుకు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో గుడిల్లో పూజలు చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



ముందడుగు
శనివారం, 28-09-2024, హైదరాబాద్



# ఇండియాలో 6 కొత్త డిజిటల్ స్కామ్స్

## పండుగల ఆఫర్స్ పేరుతో సైబర్ మోసం.. జాగ్రత్తగా ఉండకుంటే కొంప కోల్లేరు..

**ముందడుగు ప్రత్యేకం:** ఇప్పుడంతా పండుగల సీజన్ కావడంతో ఆన్‌లైన్ సంస్థలు భారీగా ఆపర్స్ పెట్టాయి. అయితే ఇదే అదనుగా భావించిన సైబర్ క్రిమినల్స్ కూడా ప్రజలను మోసం చేయడానికి కొత్త పద్ధతులను అవలంభిస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది సైబర్ క్రైమ్స్ డబుల్ అయ్యాయి. ఫెస్టివల్ సేల్స్ సమయంలో హ్యాకర్లు ఎక్కువ యాక్టివ్ అవుతారు కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం ఇండియాలో 6 కొత్త డిజిటల్ స్కామ్స్ తెరపైకి వచ్చాయి. ఇవేంటి, వీటి నుంచి ఎలా జాగ్రత్త పడాలో తప్పకుండా తెలుసుకోవాలి. అవేంటో మీరు కూడా చూడండి.

### ఆన్‌లైన్ షాపింగ్ స్కామ్స్

ఫెస్టివల్ సీజన్‌లో కళ్లు చెదిరే డిస్కౌంట్లు అందిస్తామని చెప్పి మోసగాళ్లు బురిడి కొట్టిస్తారు. ఒరిజినల్ కంపెనీ వెబ్‌సైట్ లాగానే కనిపించే ఫేక్ వెబ్‌సైట్లు ప్రారంభించి, బ్యాంకు డీటైల్స్ దొంగిలిస్తారు. సోషల్ మీడియా, వాట్సాప్, SMSల ద్వారా మెసేజ్‌లు పంపి, ఆఫర్లు ఇస్తారు. ఆ ఆఫర్లకు టెంప్ట్ అయితే అంతే సంగతులు. అందుకే ఏదైనా వస్తువు ధర చాలా తక్కువగా ఉంటే, అది ఫేక్ అయి ఉండొచ్చని గమనించాలి. కొత్త వెబ్‌సైట్ చూస్తే అది నిజమైనదో కాదో చెక్ చేయాలి. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదు. అఫీషియల్ పోర్టల్స్, యాప్స్ ద్వారానే ఆన్‌లైన్ షాపింగ్ చేయాలి.

### ఫ్లిప్‌కార్ట్ ప్రైజ్ మనీ

మీరు ఫ్లిప్‌కార్ట్ పోటీలో గెలిచారు, మీకు గిఫ్ట్ కార్డ్ వచ్చింది.. అంటూ స్కామర్లు మెసేజ్‌లు పంపుతారు. వీటిలో కనిపించే లింక్ మీద క్లిక్ చేస్తే, ఫోన్‌ను హ్యాక్ చేస్తారు. అందుకే అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌ల్లో ఉండే లింక్స్‌పై క్లిక్ చేయకూడదు.

### ఫేక్ బ్యాంకింగ్ రివార్డ్ అప్లికేషన్లు

మీ బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అయిపోయిందని, రివార్డ్ పాయింట్లు తీసుకోవడానికి ఇదే చివరి రోజు అని స్కామర్లు మెసేజ్‌లు పంపిస్తూనే ఉంటారు. వీటికి భయపడి, వాళ్లు చెప్పినట్లు చేస్తే, ఫోన్‌లోకి వైరస్‌లు ప్రవేశపెడతారు. ఈ మెసేజ్‌లలో ఉండే లింక్‌పై క్లిక్ చేస్తే, ఒక ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది. ఈ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేస్తే, ఫోన్ హ్యాక్ అవుతుంది. అందుకే ఎప్పుడూ గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ లాంటి అఫీషియల్ యాప్ స్టోర్స్ నుంచే యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. బ్యాంక్ లేదా ఇతర సంస్థల నుంచి వచ్చినట్లు కనిపించే మెసేజ్‌లు వస్తే, నేరుగా ఆ సంస్థను సంప్రదించి డౌట్స్ క్లారిఫై చేసుకోవాలి. ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదు, బ్యాంకింగ్ యాప్స్‌కు 2-ఫ్యాక్టర్ అథెంటికేషన్ సెట్ చేసుకోవాలి.

### ఫేక్ ఐఆర్‌సీటీసీ యాప్ మోసం

పండుగల సమయంలో చాలామంది సొంతూళ్లకు వెళ్తారు. ఐఆర్‌సీటీసీ యాప్ ద్వారా పెద్ద ఎత్తున ట్రైన్ టికెట్లు బుక్ అవుతుంటాయి. అయితే కేటుగాళ్లు ఐఆర్‌సీటీసీ యాప్‌ను పోలిన ఫేక్ యాప్స్‌ను క్రియేట్ చేసి, ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయమని చెబుతారు. ఈ యాప్స్‌లో వైరస్‌లు ఉంటాయి. ఆ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తే, ఫోన్ హ్యాక్ అయిపోతుంది. యూజర్ పేరు, అడ్రస్, బ్యాంక్ అకౌంట్ డీటైల్స్, జీపిఎస్ లొకేషన్ అన్ని హ్యాకర్‌కు తెలిసిపోతాయి. ఈ స్కామ్ బారిన పడకుండా ఉండాలంటే ఐఆర్‌సీటీసీ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ లాంటి అఫీషియల్ యాప్ స్టోర్స్ నుంచే డౌన్‌లోడ్ చేసుకోవాలి.

### క్యూఆర్ కోడ్ ఫిషింగ్ (క్విషింగ్)

స్కామర్లు ఫేక్ క్యూఆర్ కోడ్స్ క్రియేట్ చేసే హానికరమైన వెబ్‌సైట్స్ విజిట్ చేసేలా, లేదంటే యాప్స్ డౌన్‌లోడ్ చేసేలా ట్రిక్ చేస్తారు. కాబట్టి కెమెరాతో తెలియని క్యూఆర్ కోడ్స్ స్కాన్ చేయకూడదు. స్కాన్ చేసిన వెంటనే ఏదైనా యాప్ డౌన్‌లోడ్ చేయమని అడిగినా, లేదంటే తెలియని వెబ్‌సైట్స్‌కి వెళ్లినా వెంటనే వాటిని క్లోజ్ చేయాలి.

### యూపీఐ-బేస్డ్ ఫెస్టివల్ స్కామ్స్

స్కామర్స్ పాపులర్ బ్రాండ్స్ చారిటీల యూపీఐ ఐడీలకు ఫేక్ యూపీఐ ఐడీ క్రియేట్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. ఉదాహరణకు "amazonpay@upi" ఫేక్ యూపీఐ ఐడీ సృష్టించి ట్రిక్ చేస్తున్నారు. డొనేషన్ రిక్వెస్ట్‌లు వచ్చినప్పుడు అవి నిజమైన ఓ కాదో చెక్ చేయాలి. డబ్బులు పంపేటప్పుడు ఒరిజినల్ యూపీఐ ఐడీకే పంపిస్తున్నామా అనేది నిర్ధారించుకోవాలి.